# 26న ఖమ్మం రైతు దీక్ష



రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన ఖమ్మంలో రైతు దీక్ష నిర్వహిస్తున్నట్లు జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి ప్రకటించారు. గురువారం ఖమ్మం పర్యటంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుతో కలసి మీడియా తో మాట్లాడినారు. పత్తి కొనుగోళ్ల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టించిందని వారు ఆరోపించారు.

08

W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-11-2025

# మధిరకు నవ శకం



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో తొలి అడుగు

నాలుగు దశాబ్దాల 'మధిర గుండె చప్పుడు' ఇక చరిత్ర!

నూతన శకానికి నాంది

అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో... జలగం వెంగళరావు చేతుల మీదుగా ప్రారంభమైన చారిత్రక ప్రయాణం ముగింపు

మధిర బస్టాండ్... కేవలం రాకపోకల కేంద్రం కాదు, నాలుగు దశాబ్దాల పాటు మధిర ప్రజల ఆశలు, ఆకాంక్షలు, రాజకీయ చైతన్యానికి నిశ్శబ్ద వేదిక. చరిత్రపుటల్లో చెరిగిపోని జ్ఞాపకాలను మోస్తూ, ఎన్నో తరాలకు ప్రయాణ మార్గంగా నిలిచిన ఆ 'పాత బస్టాండ్' శకం నేటితో ముగిసింది.

మధిర, మహా

**నూతన శకానికి నాంది పలికిన భట్టి విక్రమార్క**

కాలం ఆగదు. పెరుగుతున్న జనాభాకు, ఆధునిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మధిర ముద్దుబిడ్డ మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని, కోట్లాది రూపాయల నిధులతో నూతన బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పాత శకానికి వీడ్కోలు పలికి, మధిరకు మరింత అభివృద్ధి, ఆధునికీకరణను అందించేందుకు తొలి అడుగు వేశారు. కొన్ని గుండెల్లో "అన్నగారి జ్ఞాపకం" చెరిగిపోతోందనే చిన్న బాధ ఉన్నప్పటికీ, మెజారిటీ మధిర ప్రజలు ప్రజా సౌకర్యాల కోసం వస్తున్న ఈ కొత్త వరవడిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారు. పాత చరిత్రను గుండెల్లో దాచుకుంటూనే, నూతన బస్టాండ్ రూపంలో మధిర పట్టణం మరో అద్భుతమైన అధ్యాయాన్ని, సరికొత్త శకాన్ని ప్రారంభించ బోతోంది.

08



# పువర్తి

## కన్నీటి సంద్రం..!

- కొడుకు శవంపై ఆరిపోయిన తల్లి ఆశ!
- తెల్లగుడ్డలో కాలిపోయిన మాతృమూర్తి ఆశలు.
- హిడ్మా మరణంతో కన్నీటి చార అయిన పువర్తి గూడెం
- అడవిని వీడని ఆర్తనాదం

08

నవంబర్ 20, సాయంత్రం. ఆ కోయగూడెం.. పువర్తి. ఇప్పుడు అది కేవలం ఒక గ్రామం కాదు. రెక్కలు రాలిన పక్షిలా లేదు. గుండె పగిలిన తల్లి ఆక్రందనలా, గగనాన కమ్ముకున్న నల్లటి మబ్బులా నిశ్శబ్దంగా మారింది. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మడ్వీ హిడ్మా మృతదేహం భద్రతా బలగాల బందోబస్తు నడుమ ఇక్కడికి చేరుకుంది.

# 26న ఖమ్మం రైతు దీక్ష

- ఏడు క్వింటాలే కొనమని కేంద్రం చెప్పలేదు
- ఏ ఆధారంతో మీరు మాట్లాడుతున్నారు
- రైతులను తప్పుదోవ పట్టించవద్దు
- బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలి
- రుణమాఫీపై రేవంత్‌కు బీజేపీ సవాల్
- 2 లక్షల రుణమాఫీ ఎక్కడ?
- రైతులను మోసం చేసిందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై చీటింగ్ కేసు పెట్టాలి
- రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ రైతు ఉద్యమం
- కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం,మహా:** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన ఖమ్మంలో రైతు దీక్ష నిర్వహిస్తున్నట్లు జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి ప్రకటించారు. గురువారం ఖమ్మం పర్యటంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తో కలసి మీడియా తో మాట్లాడినారు. పత్తి కొనుగోళ్ల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టించిందని వారు ఆరోపించారు. ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరుతూ లేఖ రాసి, కావాలనే కేంద్రంపై బురద జల్లిందని అన్నారు. 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇతర రాష్ట్రాల్లో లేని నిబంధన తెలంగాణకు మాత్రమే ఎందుకు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ అవగాహన లోపం వల్లనే ఈ గందరగోళం ఏర్పడిందని అన్నారు. ఈ గందరగోళానికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి పత్తి పండించే రైతాంగానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము రైతు బాంధవుడిగా పత్తికి ?8,115, వరికి ?2,389 కనిష్ట మద్దతు ధర ఇస్తూ అండగా ఉందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన కీలక హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత శాసనసభ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే రైతులందరికీ ?2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ హామీని గాలికొదిలేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా రుణమాఫీ జరిగిందా అని కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మేము ఛాలెంజ్ చేస్తున్నాము. ఒకవేళ రుణమాఫీ చేసి ఉంటే, వారు భాగ్యలక్ష్మి టెంపుల్ కాడికి వచ్చి ప్రమాణం చేయాలని వారు సవాల్ విసిరారు. అంతేకాకుండా, గత సంవత్సరం నవంబర్ 30వ తేదీన రుణమాఫీ కోసం ఒక లిస్ట్ విడుదల చేసి, డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని, ఈ మోసంపై ప్రభుత్వంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధీ బర్త్‌డే రోజు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి, రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. రైతు భరోసా విషయంలోనూ ప్రభుత్వం రైతులను వంచిం చిందని మండిపడ్డారు. మొదట ?15,000 ఇస్తామని చెప్పి, తరువాత ?12,000 కు తగ్గించారని, ఆ తగ్గిన మొత్తాన్ని కూడా అరకొరగా ఇస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ చేయకపోవడం, రైతు భరోసా సరిగా ఇవ్వకపోవడం వల్ల రైతులు కొత్త రుణాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఫలితం లేక, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందారు. చివరిగా, రైతాంగాన్ని ఆదుకోవడానికి, వారి డిమాండ్ల సాధన కోసం ?30,000 నష్టపరిహారం, ?500 బోనస్, ?15,000 రైతు భరోసా, ?2 లక్షల రుణమాఫీ తో పాటు, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు ప్రకటించారు. నవంబర్ 26వ తారీఖున నెల్లూరు కోటేశ్వరరావు నాయకత్వంలో జరిగే రైతు దీక్షా కార్యక్రమంలో రైతులంతా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులి మాట్లాడుతూ అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టం జరిగితే, ప్రభుత్వం కేవలం ?10,000 ఇస్తామని తూతూమంత్రంగా చెప్పిందని, ఇది రైతుకు జరిగిన నష్టానికి ఏమాత్రం సరిపోదని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్ చేసిన విధంగా కనీసం ?30,000 చొప్పున నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని వారు కోరారు. ముఖ్యంగా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని ఆక్షేపించారు. పి ఎం ఎఫ్ బి వై ను అమలు చేస్తే కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోదీ కి పేరు వస్తుందనే రాజకీయ కోణంతో రైతులను నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరి రమేష్ , నాయకులు మందడపు సుబ్బారావు, దొంగల సత్యనారాయణ, నరుకుల వెంకటేశ్వరరావు, వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం యాచకులకు పేదవారికి రగ్గులు పంపిణీ

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక టీ ట్రైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి ఎడారి సీతారాములు జ్ఞాపకార్థంగా సారపాక పరిసర ప్రాంతాల్లో, బూర్గంపహాడ్ గ్రామాలలో బస్టాండ్ నందు ఆలయాల వద్ద గల యాచకులు, పేదవారు చలితో ఇబ్బంది పడుతున్న వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పథంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 మందికి గురువారం రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పేదవారికి చలి నుండి రక్షించుకునేందుకు రగులు అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తనకు సహకరిస్తున్న మిత్రులు గార్లపాటి సుధాకర్, బనాత రాజా, గంటా సాయిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు యడారి సాయి విష్ణు, యడారి సాయి మనోజ్, యడారి అచ్చారావు, నరసమ్మ, యడారి దుర్గ, నందిని, తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
21-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## నీలకంఠేశ్వరాలయ హుండీ లెక్కింపు లక్షా 56 వేల రూపాయల ఆదాయం

**మణుగూరు, మహా:** కార్తీకమాసం వైభవంతో శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఆలయానికి వచ్చిన ఆదాయ లెక్కలను గురువారం ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు స్వామివారికి అర్పించిన కానుకలను లెక్కించగా నగదు రూపంలో రూ. 1,34,930, నాణేల రూపంలో రూ. 21,392 వచ్చి, మొత్తం రూ. 1,56,322 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపును ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎన్ శేషయ్య, దేవాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెల్ సింగ్ లు పర్యవేక్షించారన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్తీకమాస ప్రత్యేక దర్శనాల నేపథ్యంలో రానున్న రోజుల్లో భక్తుల రద్దీ ఇంకా పెరుగుతుందని ఆలయ వర్గాలు ఈ సందర్భంగా తెలిపారు.

## మణుగూరులో సీపీఐ జనసేవాదళ్ శిక్షణ ప్రారంభం

**మణుగూరు, మహా:** సీపీఐ ఆధ్వర్యంలో జనసేవాదళ్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మైదానంలో ప్రారంభించారు. కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం ప్రారంభించి మాట్లాడారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరగనున్న కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో 40 దేశాల ప్రతినిధులు, జాతీయ నాయకులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఐదు లక్షల మంది పాల్గొనే ప్రదర్శన, భారీ ప్రజాసభకు రెడ్ షర్ట్స్ వాలంటరీ ఎర్రజెండా కవాతు ముందువరుసలో నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, ఎండీ పహీం, మణుగూరు పట్టణ-మండల కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష%-%కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య నాయకులు సమ్మక్క, ప్రమీల, చిదేం ఉష, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, కొత్తపల్లి సీతారాములు, అదెర్ల సురేందర్, ఎస్డీ ఉమర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది వాలంటీర్లు ఈ శిక్షణలో పాల్గొని కవాతు, శాస్త్రోక్త పద్ధతుల్లో నిర్వహణపై మార్గదర్శకాలు అందుకున్నారు.



# ముస్తాబవుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

- ప్రారంభోత్సవానికి రానున్న సీఎం రేవంత్
- సీఎం పర్యటన నేపథ్యంలో ముమ్మరంగ అభివృద్ధి పనులు
- పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్
- త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ సమీపంలో పాత యూనివర్సిటీ మైనింగ్ కాలేజీలో కొత్తగా రూపుదిద్దుకుంటున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారు. ఆయన పర్యటన నేపథ్యంలో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పరిశీలించారు. యూనివర్సిటీ క్యాంపస్ మొత్తం పర్యటించిన కలెక్టర్ అకాడమిక్ బ్లాక్ రిపేర్ వర్క్స్, ఆడిటోరియం మరమ్మత్తులు, బాలుర కామన్ మెస్ బాలికల హాస్టల్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత శాఖలతో వివరంగా చర్చించారు. ఆడిటోరియంలో మౌలిక వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, స్టేజ్ సెటప్, లైటింగ్, ఎలక్ట్రికల్ పనులు వంటి అంశాలన్నీ నాణ్యతతో పూర్తవ్వాలని ఆయన సూచించారు. యూనివర్సిటీ పాత కొత్త భవనాల సుందరీ కరణ, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, క్యాంపస్ అంతటా పరిశుభ్రత లైటింగ్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రారంభించే శిలాఫలకం ఏర్పాట్లను కూడా పరిశీలించి దాని వద్ద ఏర్పాట్లు ఆకర్షణీయంగా సముచిత ప్రమాణాలతో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల వసతి గృహాల్లో ఫర్నిచర్ అమరిక నీటి సదుపాయాలు శౌచాలయాల మరమ్మత్తులు వసతి ప్రాంతాల పరిశుభ్రత వంటి అంశాలను కూడా ఆయన సమీక్షించారు. క్యాంపస్ ఆవరణ మొత్తం పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజును కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని అన్ని ఏర్పాట్లు అత్యున్నత నాణ్యతతో పూర్తవ్వాలని సూచించారు. విద్యా రంగంలో జిల్లాకు ఇది ఒక ప్రధాన మైలురాయి అవుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అన్ని శాఖల సమిష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారులు అత్యంత వేగం శ్రద్ధతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టియూసీఐ జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

**మణుగూరు, మహా:** కొత్తగూడెం ఉర్దూగర్‌లో ఈ నెల 27న జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి క్లాసులను విజయవంతం చేయాలని టియూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. గురువారం మణుగూరు టియూసీఐ కార్యాలయంలో జరిగిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికుల శ్రమ, ప్రపంచ అభివృద్ధి ఒకదానికొకటి విడదీయలేనివని పేర్కొన్న ఆయన, అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికుల శ్రమకు గౌరవం, తగిన వేతనాలు లభిస్తుంటే, మన దేశంలో మాత్రం అవమానాలు, అన్యాయాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.



కనీస వేతనాలు కూడా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి చేసిన ప్రయత్నాలన్నీ కార్మిక వర్గాన్ని అణగదొక్కే చర్యలేనన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలు వీటిని అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మార్గాన్ని అనుసరిస్తూ జీవో 282 తీసుకువచ్చిందని, ఇది కార్మికులకు నష్టం కలిగించే నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా-కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొని, హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టియూసీఐ మణుగూరు ఏరియా కార్యదర్శి బి మల్సూర్, నాయకులు మిట్టపల్లి రాజేందర్, బత్తుల వెంకటేశ్వర్లు, వి జానయ్య, ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యను గొంతు కోసి చంపిన భర్త

- విడిగా ఉంటున్న భార్యను వెంటాడి చంపిన వైనం
- అడ్డుకోబోయిన కూతురికి తీవ్ర గాయాలు
- రక్తసిక్తమైన ఖమ్మం గట్టయ్య సెంటర్







**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరంలో కట్టెదుట దారుణం ఆవిష్కృతమైంది. నడిరోడ్డుపై జరిగిన ఈ కిరాతక సంఘటన జిల్లా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. కుటుంబ కలహాలు, అనుమానాలు చివరకు భర్తను హంతకుడిగా మార్చాయి. వైవాహిక జీవితంలో తలెత్తిన విభేదాలు ఒక నిండు ప్రాణాన్ని బలిగొనడంతో పాటు, అడ్డుకోబోయిన కన్న కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. గట్టయ్య సెంటర్‌లో గురువారం చోటుచేసుకున్న ఈ భయానక ఉదంతం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

### వివాదాల నేపథ్యం..

చింతకాని మండలం నేరేడు గ్రామానికి చెందిన గోగుల భాస్కర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేటకు చెందిన సాయివాణి దంపతులకు వివాహమై చాలా ఏళ్ళయింది. వీరికి ఒక కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. అయితే, గత సంవత్సర కాలంగా వీరి కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతూ వస్తున్నాయి. ఈ వైవాహిక కలహాల తీవ్రత పెరగడంతో, సాయివాణి గత కొన్ని నెలలుగా తన భర్త నుంచి విడిగా ఉంటూ, ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ సమీపంలో అద్దెకు నివాసం ఉంటోంది. ఆమె ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ పిల్లలను పోషించుకుంటోంది.

### హత్య జరిగిన తీరు..

రెండు రోజుల ముందు నుంచే భాస్కర్, సాయివాణి నివాసానికి వచ్చి గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, గురువారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో భాస్కర్ మద్యం సేవించి, వెంట కత్తిని తీసుకుని మళ్లీ సాయివాణి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కోపంతో నిప్పులు చెరిగిన భాస్కర్, క్షణికావేశంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో సాయివాణిపై దాడి చేశాడు. దయలేని విధంగా ఆమెను గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఊహించని దాడితో సాయివాణి అక్కడికక్కడే కుప్ప కూలిపోయింది.

### కూతురిపై కత్తి దాడి

**తల్లి ప్రాణాలు తీస్తున్న తండ్రిని చూసి, భయంతో వణికిపోయిన వారి కుమార్తె హర్షవర్ధని అడ్డుకోబోయింది. దీంతో, భాస్కర్ కూతురిపై కూడా కత్తితో దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. కుటుంబ కలహాలు ఎంతటి దారుణానికి దారితీశాయో ఈ సంఘటన నిరూపిస్తోంది.**

### స్థానికుల చర్య, పోలీసుల జోక్యం

**నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణాన్ని చూసిన స్థానికులు వెంటనే స్పందించారు. భార్యను హత్య చేసి, కూతురిపై దాడికి పాల్పడిన నిందితుడు భాస్కర్‌ను పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం, ఈ కిరాతక సంఘటన గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన కూతురిని స్థానికుల సాయంతో వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ఆమెకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. మృతురాలు సాయివాణి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. భార్యను హత్య చేసిన నిందితుడు భాస్కర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిపై హత్య కేసు నమోదు చేసి, ఈ దారుణానికి దారితీసిన పూర్తి కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తిగత గొడవలే ఈ ఘాతుకానికి మూలమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.**

## 24న ధర్నాను జయప్రదం చేయండి

**ఖమ్మం సిటీ, మహా:** అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని పత్తి కొనుగోళ్లలో రైతాంగాన్ని ఇబ్బంది పెట్టే చర్యలను ఉపసంహరించుకోవాలని, మొత్తం రైతాంగం పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విధించే నిబంధనలను సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలను తక్షణమే అమలు చేయాలని, వితంతు ఆసరా పెన్షన్లు పెంచాలని, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 24న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాని




జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అ చ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.



## 26న రైతు సమస్యలపై ర్యాలీ

**దమ్మపేట, మహా:** ఈ నెల 26 వ తేదీన మండల కేంద్రంలో తలపెట్టిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పై నిరసన ర్యాలీ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని మద్దతు ఇవ్వాలని యస్కేయం రైతు సంఘం నాయకులు అమర్లపూడి రాము కోరారు. పట్టణ కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (యస్ .కె.యం) ఆద్వర్యంలో తెలంగాణ రైతు సంఘం అద్యక్షులు దొడ్డా లక్ష్మీ నారాయణ అద్యక్షతన గురువారం మండల స్ధాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యస్.కె.యం జిల్లా ప్రధానకార్యదర్శి రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 9-12-2021న రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర చట్టం ప్రకారం రైతుల పంటలను కొనుగోలు చేయాలని ,జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులనుండి ఉత్పత్తులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పత్తి పంటపై 11% పన్ను రాయితీ తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ,అమెరికా తో చేసిన ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ,నూతన మార్కెట్ పాలసీ విదానాన్ని రద్దు చేయాలని కోరారు. ఉపాదిహామీ కూలీ రైతులకు 200 రోజులు పనిదినాలు పెంచి రోజుకి 600 ల చొప్పున అందజేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ,రైతాంగ ,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26 న దేశ వ్యాప్తంగా నిరసనలు ,ర్యాలీ లు చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో సుంకిపాక ధర్మ ,మోరంపూడి శ్రీనివాసరావు ,కొలికపోగు శ్రీనివాసరావు ,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టియూసీఐ జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

**మణుగూరు, మహా:** కొత్తగూడెం ఉర్దూగర్‌లో ఈ నెల 27న జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి క్లాసులను విజయవంతం చేయాలని టియూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. గురువారం మణుగూరు టియూసీఐ కార్యాలయంలో జరిగిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికుల శ్రమ, ప్రపంచ అభివృద్ధి ఒకదానికొకటి విడదీయలేనివని పేర్కొన్న ఆయన, అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికుల శ్రమకు గౌరవం, తగిన వేతనాలు లభిస్తుంటే, మన దేశంలో మాత్రం అవమానాలు, అన్యాయాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కనీస వేతనాలు కూడా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి చేసిన ప్రయత్నాలన్నీ కార్మిక వర్గాన్ని అణగదొక్కే చర్యలేనన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలు వీటిని అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మార్గాన్ని అనుసరిస్తూ జీవో 282 తీసుకువచ్చిందని, ఇది కార్మికులకు నష్టం కలిగించే నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా%-%కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొని, హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో కార్మిక హక్కులు, చట్టాలు, ప్రభుత్వాల విధానాలపై అవగాహన కల్పించేందుకు టియూసీఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ తరగతులను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. సమావేశంలో టియూసీఐ మణుగూరు ఏరియా కార్యదర్శి బి మల్సూర్, నాయకులు మిట్టపల్లి రాజేందర్, బత్తుల వెంకటేశ్వర్లు, వి జానయ్య, ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ 100 సంవత్సరాల ఉత్సావాలను జయప్రదం చేయండి



**జూలూరుపాడు, మహా:** ఈనెల 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ విజయవంతం కోసం సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాలనరసింహా నాయకత్వంలో నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3,000 గ్రామాలలో భూస్వాముల ఆగడాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, వల్లమల్ల సామేలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య, సాయికృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన గిరిజనం





**మణుగూరు, మహా:** పోడు భూములకు పట్టాలు, ఎస్‌టీలకు కుల ధ్రువీకరణ పత్రాలు, వలస ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వలస గిరిజనులు గురువారం పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించారు. చంటి బిడ్డలను చేతబట్టిన తల్లులు, డోలు%-%కొమ్ములు, గజ్జెలాట-పాటలతో గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ప్రదర్శన సందడిగా కొనసాగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నృత్యాలతో నిరసన వ్యక్తం చేసిన గిరిజనులు కార్యాలయాన్ని ముట్టడించారు. తర్వాత తమ సమస్యలపై వినతి పత్రాన్ని తాసిల్దార్ అద్దంకి నరేష్‌కు అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. గిరిజనుల ఓట్లతో గెలుస్తున్న ప్రభుత్వాలు జీవించే హక్కును మాత్రం కాలరాస్తున్నాయని మండిపడ్డారు. రేషన్, ఆధార్, ఓటు హక్కులు సిపిఎం పోరాటాల ఫలితమేనని గుర్తుచేశారు. రేగులగండి, ఏనిక సరవయ్య గుంపు, బుడుగుల ఇప్పల గుంపు, ఎస్టీ కాలనీ, పెద్దపెల్లి ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం పెరుగుతోందని, వరి పంటపై గడ్డి మందు స్ప్రే చేయడం, బుడుగుల గ్రామంలో పత్తి పంట పీకేయడం వంటి ఘటనలు గిరిజనుల జీవనంపై దాడి చేయడమే అన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులు, విద్యుత్, అంగన్వాడి పాఠశాలలు లేని పరిస్థితిని వివరించిన ఆయన, రహదారుల లేమితో ఆపత్కాలంలో ఆసుపత్రులకు చేరడం నరకయాతనగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు మడివి రమేష్ మాట్లాడుతూ మేము నిజమైన ఆదివాసులమే.. కానీ జీవించే హక్కును ఈ ప్రభుత్వాలు లాక్కుంటున్నాయని ధ్వజమెత్తారు. సాగు చేసుకుంటున్న భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిట్టల నాగమణి, బొల్లం రాజు, సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, గిరిజన సంఘం నాయకులు పాయ నరసింహారావు, కొండ్రు గౌరీ, గుండి భీమయ్య, కుంజా రాజు, కారం భీమయ్య, గుంజ రాజా, బండారు సారిక, సంతోష్, నందయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఛాంబర్ కమిటీ వాణిజ్య అభివృద్ధికి కృషి చేయాలి



**ఖమ్మం,మహా:** ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో దిగుమతి శాఖ ఈసీ మెంబర్‌గా ఎన్నికైన జంగిలి రమణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు నివాసానికి వెళ్లి వారిని ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంలో దేవకి వాసుదేవ రావు రమణ ని శాలువాతో సత్కరించి, ఎన్నికల్లో విజయం సాధించినందుకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఇతర సభ్యులకు కూడా వాసుదేవ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. ఖమ్మం వ్యాపార వర్గం కోసం ఎన్నికైన నూతన కార్యవర్గం దృఢ సంకల్పంతో ఛాంబర్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. "ఐక్యతే బలమే %-% అభివృద్ధికి మంత్రం" అన్నట్లుగా, ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, వాణిజ్య వర్గం సమిష్టి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని ఆయన కోరారు. కొత్త కమిటీ సభ్యులు ఆధునిక సాంకేతికతను వినియోగించి, ఎంఎస్ఎంఈ లు మరియు వ్యాపారులకు అవసరమైన మార్గదర్శకత్వం, వర్క్‌షాప్‌లు, సలహా సేవలను అందించడం ద్వారా వ్యాపార వర్గాన్ని బలపరచాలని ఆయన సూచించారు. నూతన కమిటీ చేయదగిన అంశాలపై ఆయన కొన్ని కీలక సూచనలు చేశారు. వాటిలో ముఖ్యంగా, ఛాంబర్ భవనాన్ని ఆధునికీకరించి, సభ్యులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి అని సూచించారు. పరిశోధన విభాగాన్ని ఏర్పాటు చేసి, వ్యాపార అవగాహన, మార్కెట్ విశ్లేషణలను అందించాలి. అంతేకాకుండా, యువ వ్యాపారులకు మార్గదర్శనం చేయడం, ఎంఎస్ఎంఈలకు సంబంధించిన ప్రభుత్వ పథకాల సదుపాయం వంటి కార్యక్రమాలను కొనసాగించడం అత్యంత ముఖ్యం అని ఆయన అభిప్రాయపడ్డారు.

## రూ.20 లక్షల వ్యయంతో ముత్యాలమ్మనగర్ పంచాయతీ కార్యాలయ భూమిపూజ

### పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం. గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పరిపాలనను సులభతరం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ పల్నాటి వెంకటేశ్వర్లు, డిఇ వాస్య నాయక్, ఏఇ వంశీ, కరెంట్ ఏఇ ఉమా రావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, ఐఎన్ టియుసి మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఇతర మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో కోయగూడెం విద్యార్థుల ఉత్తమప్రదర్శన

**టేకులపల్లి - మహా:** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థులు గిరిజన సంక్షేమ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ భద్రాచలం జిల్లా స్థాయి క్రీడల పాఠశాల కిన్నెరసానిలో జరిగిన క్రీడలలో సీనియర్ అండర్ 17 బి జగదీష్ నైన్త్ క్లాస్ గోల్డ్ మెడల్ సెకండ్ ప్రైజ్ టెన్నిస్ కిట్ అండర్ 17 సాయికిరణ్ టెన్త్ క్లాస్ గోల్డ్ మెడల్ సెకండ్ ప్రైజ్ అండర్ 14 బి జస్వంత్ ఎయిత్ క్లాస్ బి శేషు ఎయిత్ క్లాస్ గోల్డ్ మెడల్ టెనికేట్ ఫస్ట్ ప్రైజ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు డి నాగేశ్వరరావు బి మోతిలాల్ పిడి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు రాజు రాము రమాదేవి కిషోర్ సింగ్ సైదులు జానకి లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్లు మంగమ్మ రాంబాబు బద్రు తదితరులు పాల్గొన్నారు



FOLLOW: @ANNTELUGU
21-11-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ముక్కోటి ఏకాదశిఏర్పాట్లపై తొలి సమీక్ష పూర్తి!

- పవిత్ర గిరిజన సాంప్రదాయాల నడుమ భద్రాద్రి వైకుంఠ ద్వార దర్శనం
- డిసెంబర్ 29న జరిగే తెప్పోత్సవం, డిసెంబర్ 30న జరిగే వైకుంఠ ఏకాదశి
- గిరిజన సాంస్కృతిక వైభవానికి ప్రాధాన్యత
- ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఏర్పాట్లు ఉండాలి
- భద్రాద్రి తెప్పోత్సవం, వైకుంఠ ఏకాదశి మహోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఉన్నతస్థాయి సమావేశం



**భద్రాచలం, మహా:** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రం భద్రాచలంలో డిసెంబర్ 29 , 30 తేదీలలో జరగబోయే తెప్పోత్సవం, వైకుంఠ ఏకాదశి మహోత్సవాల నిర్వహణపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను అత్యంత వైభవంగా, గిరిజన సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ఈ ప్రతిష్టాత్మక ఉత్సవాల ఏర్పాట్లపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసెంబర్ 29న జరిగే తెప్పోత్సవం, డిసెంబర్ 30న జరిగే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) మహోత్సవాలకు సంబంధించిన భద్రత, రవాణా, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు మరియు భక్తుల వసతి వంటి కీలక అంశాలపై చర్చించారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి వ్యక్తిగత శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సంవత్సరం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా గిరిజన సాంప్రదాయ పద్ధతులకు పెద్దపీట వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. ఇందులో భాగంగా, ఆదివాసీల కళాకండాలు, వంటకాలు, సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించేందుకు వీలుగా స్టాల్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. తెప్పోత్సవం సమయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులచేత భారీ సాంస్కృతిక ప్రదర్శనలు ఉండేలా చూసుకోవాలని, తద్వారా పండుగ వాతావరణం మరింత శోభాయమానంగా ఉండేలా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ఉత్సవాల నిర్వహణలో అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకం అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పునరుద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ వారి వారి శాఖల సిబ్బందితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, లోపాలు లేకుండా ఉత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని కోరారు. భక్తులను ఆకట్టుకునేలా, వారికి మరచిపోలేని ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఏర్పాట్లు ఉండాలని, ప్రతి అంశంలోనూ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మంత్రి తుమ్మలను కలసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం



**ఖమ్మం సిటీ, మహా:** ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మంకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రితుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసింది. కొత్తగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జి.వై. నరేష్), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బి.ఎన్.), కోశాధికారి తల్లాడ రమేష్ తదితరులు ఈ సందర్భంగా మంత్రిని కలిసి తమకు మద్దతు తెలపాల్సిందిగా కోరారు. మంత్రి తుమ్మల నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఖమ్మం జిల్లా వ్యాపారాభివృద్ధికి మరియు వాణిజ్య రంగాల ప్రగతికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలకపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మరింత సేవాభావంతో పని చేసి, వ్యాపార వర్గాల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని మంత్రి వారికి సూచించారు.

## నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం



**ఖమ్మం, మహా:** నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి



**ఖమ్మం,మహా:** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు.

## ఛాంబర్ విజయం స్ఫూర్తిగా ముందుకు సాగండి

**ఖమ్మం సిటీ, మహా:** ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు11 మందికి9 మంది వివిధ పదవులకు ఎన్నిక ద్వారా, మరికొంతమంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపులు ఐక్యంగా సత్తా చాటాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు .చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు కులస్తుల సన్మాన కార్యక్రమం గురువారం సాయంత్రం త్రీ టౌన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఆయన నివాసం లో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మెంతుల శ్రీశైలం, మలిశెట్ వెంకన్న (గీత) , బైరిశెట్టి శ్రీనివాసరావు (టక్ శ్రీను) , యర్రా అప్పారావు, బాసా మల్లికార్జున్, జంగిలిరమణ, వాసంశెట్టి రామారావు, మాటేటి కిరణ్ , మాటేటి రాకేష్ లను మిగతా నాయకులతో కలిసి కృష్ణ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో కూడా మున్నూరు కాపులు పోటీచేసిన చోట మిగతా బీసీలను కలుపుకొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలు కూడా మున్నూరు కాపులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని,అప్పుడే తమ మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొత్తా సీతారాములు,ములగుండ్ల శ్రీహరి,కనకం జనార్దన్, తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు,రాకం శ్యామ్, చౌడపువెంకటేశ్వర్లు,ఉప్పు మోహన్ రావు, నూనె శశిధర్,యువజన నాయకులు మాటెటి రవి,17వ డివిజన్ అధ్యక్షులు పగడాల మోహన్రావు 27వ డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ ఉద్యోగుల ఆరోగ్య భీమాపథకంపై అవగాహన సదస్సు

**ఖమ్మం,మహా:** హెూంగార్డు ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నతాధికారులు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యాక్సిస్ బ్యాంక్, బజాజ్ అలియాంజ్ సాధారణ భీమా భాగస్వామ్యంలో తక్కువ ధరలో 33 లక్షల ఆరోగ్య బీమా పథకం ద్వారా హెూంగార్డ్ ఉద్యోగులు పొందే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని కళ్యాణ మండపంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ ఎసిపి సుశీల్ సింగ్, నరసయ్య ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.




## టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**నేలకొండపల్లి, మహా:** టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో మండల ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గా జె.జ్యోతి, ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, ఉపాధ్యాక్షులు గా విజయ్కుమార్, కె.వెంకటరమణ, కోశాధికారిగా టి.కోటేశ్వరరావు, కార్యదర్శు లు గా వి.మురళీ, డి.అరుణ, బీ.ప్రతిమ, బీ.శ్రీనివాసరావు, షరీఫ్. ఎస్.నాగార్జున, మండల అడిటర్గా చిన్న మౌలాలి, కన్వీనర్ గా ఎస్.కె.నవాబ్సాహెబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను అమోదించారు.

FOLLOW: @ANNTELUGU
21-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఇందిరమ్మతో సొంతింటి కల నెరవేరుతుంది



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తో సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పేర్కొన్నారు. మండలం లోని మంగాపురంతండా గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. గత పదేళ్ల లో ఒక్క ఇంటిని కూడ ఇవ్వకుండా గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కానీ తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార%-% శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు ప్రభుత్వం కు రుణపడి ఉంటారని అన్నారు. గృహ ప్రవేశం సందర్భంగా లబ్ధిదారుల ఆనందం కళ్లలో చూసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నా నాయక్, సునీల్ నాయక్, హరి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 12 వేల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలి



**నెలకొండపల్లి, మహా:** భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లిలోని భాజా నాగేశ్వరరావు మామిడి తోటలో వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా గ్రామీణ పేదలకు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 150 రోజులకు పెంచాలని, 300 నుండి 400 రూపాయల రోజువారి కూలీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కెవి రామిరెడ్డి, కార్యదర్శి నంద్ర ప్రసాద్, పొన్నగంటి సంగయ్య, పెదపాక మల్లేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, వెంకన్న, సరోజినీ, కట్టెకోల వెంకటేశ్వర్లు, దుగ్గి నరసింహారావు, ఎస్.కె మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం యాచకులకు పేదవారికి రగ్గులు పంపిణీ



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక టీ ట్రైబ్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి ఎడారి సీతారాములు జ్ఞాపకార్థంగా సారపాక పరిసర ప్రాంతాల్లో, బూర్గంపహాడ్ గ్రామాలలో బస్టాండ్ నందు ఆలయాల వద్ద గల యాచకులు, పేదవారు చలితో ఇబ్బంది పడుతున్న వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పథంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 మందికి గురువారం రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పేదవారికి చలి నుండి రక్షించుకునేందుకు రగులు అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తనకు సహకరిస్తున్న మిత్రులు గార్లపాటి సుధాకర్, బనాత రాజా, గంటా సాయిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు యడారి సాయి విష్ణు, యడారి సాయి మనోజ్, యడారి అచ్చారావు, నరసమ్మ, యడారి దుర్గ, నందిని, తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల - చలో ఢిల్లీ



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో గల ఐటిసి పిఎస్పీడీ భద్రాచలం యూనిట్ ఈస్ట్ గెట్ దగ్గరలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు. రాష్ట్ర నాయకులు వాసుమల్ల సుందర్ రావు . జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి లి మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీ టెస్ట్

**పినపాక ,మహా:** సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీ టెస్ట్( ముందస్తు పరిశీలన సర్వే)
ప్రీ టెస్ట్ జనగణన - ఇంటి గణన కార్యక్రమం పకడ్బందీగా ఏ తప్పులు లేకుండా నిర్వహించాలని తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ భారతి హోలికేరి అన్నారు. గురువారం మధ్యాహ్నం పినపాక మండలం తోగూడెం గ్రామంలో జరుగుతున్న జనగణన ప్రీ టెస్ట్ సర్వేను డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు తో కలిసి పరిశీలించారు . నేరుగా ఇంటింటికి తిరుగుతూ ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆన్లైన్ వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన ఎన్యూరేటర్లు డిజిటల్ లేఅవుట్ యాప్ లో ఇండ్లకు జియోట్యాగింగ్ చేశారన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి హౌస్ లిస్టింగ్ యాప్ లో వివరాలు సేకరిస్తున్నారు. ఇంటి యజమని పేరు, ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు , రైస్ తింటారా , లేదంటే గోధుమలు, జొన్నలతో చేసిన రొట్టెలు తింటారా , ఉండేది పెంకుటిల్లా ,కాంక్రీట్ స్లాబా , ఇటుకలతో కట్టిన గోడలా , మట్టి గోడలా ,టాయిలెట్ ఉందా , ఉంటే దానికి పైకప్పు ఉందా ,డ్రైనేజీ



సౌకర్యం ఉందా ,ఇంట్లో టీవీ ఉందా, ఉంటే డీటీహెచ్ కనెక్షన్ ఉందా, టూవీలర్, కారు ఉన్నాయా? వంటి వివరాలు అడుగుతూ వెంటవెంటనే యాప్లో నమోదు చేస్తున్నారన్నారు. ఈ ప్రీ-టెస్ట్ లో పినపాక మండలంలోని జానంపేట, సింగిరెడ్డిపల్లి, ఏల్చిరెడ్డి పల్లి, అల్లంపల్లి, గడ్డంపల్లి, పినపాక, బయ్యారం గ్రామాలు ఎంపికయ్యాయని తెలిపారు. ఈ సర్వే పూర్తిగా డిజిటల్ పద్ధతిలో యాప్ ద్వారా నిర్వహిస్తారని ఇందుకు ఎంపికైన 7 రెవెన్యూ గ్రామాలకు 57 బ్లాకులుగా విభజించి, 41 మంది ఎన్యూమరేటర్లు, ఏడుగురు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రిన్సిపాల్ సెన్సస్ ఆఫీసర్ గా,చార్జ్ ఆఫీసర్గా తహాశీల్దార్ గోపాలకృష్ణ పర్యవేక్షిస్తారని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. 2027లో నిర్వహించే పూర్తిస్థాయి సర్వేకు ఇది ప్రీ మోడల్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీరలే కాదు రూ.2500 హామీ అమలు చేయాలి



**కారేపల్లి, మహా:** మహిళలకు బతుకమ్మ చీరలే కాదు మహిళలకు ఇచ్చిన రూ.2500 హామీని అమలు చేయాలని ఐద్వా వైర డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం సురపాక ధనమ్మ అధ్యక్షతన కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ను ప్రభుత్వం మరిచిందన్నారు. మహిళలను లక్షాధికారులు చేసే మహాలక్ష్మి పథకం అమలుకు నోచుకోలేదని, అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణం పల్లెవాసులకు అందటం లేదన్నారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ప్రయాణం కష్టతరంగా మారిందన్నారు. కారేపల్లి మండలంలో ఖమ్మం-గాదెపాడు, ఖమ్మం - చీమలపాడు బస్‌లను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉచిత ప్రయాణం నుండి తప్పించుకోవటానికే ఆర్టీసీ బస్‌ల రద్దు చేపట్టారన్నారు. బస్‌లతో రద్దుతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతమ్మ, కరపటి రాంబాయమ్మ,ఐద్వా నాయకురాలు మేకల స్వరూప, పోతర్ల సునీత, చల్ల మల్లమ్మ, అజ్మీర జ్యోతి, వజ్జా లక్ష్మి, కేశగాని నీలిమ, హైమావతి, లలితమ్మ, అరుణ, నిర్మల తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి ఛైర్మన్



**భద్రాద్రి బ్యూరో, మహా:** దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించడం అన్వేషణ జరపడం ఉత్పత్తి చేయడం కోసం ఒక జాతీయ స్థాయి కమిటీని నీతి ఆయోగ్ ఈనెల 19వ తేదీన నియమించింది. ఈ కమిటీకి ఛైర్మన్ గా ఐఐటి- ఐ ఎస్ ఎం సంస్థ అడ్వైజర్(మినరల్స్) డాక్టర్ డీకే సింగ్ ను, కమిటీ సభ్యులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ (ఐ.ఎం.ఎం.టి) డైరెక్టర్, సింగరేణి సంస్థ ఛైర్మన్ తో పాటు నైవేలీ లిగ్నైట్ కంపెనీ, కోల్ ఇండియా గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు ఇంకా పలు పరిశ్రమల విభాగాల నుండి మరో ఆరుగురిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఉద్దేశాన్ని నీతి ఆయోగ్ వివరిస్తూ 21వ దశాబ్దంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్లలోనూ గనుల్లోనూ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, బొగ్గు సీముల్లో ఉన్న కనీసం 10 రకాల కీలక ఖనిజాలను గుర్తించడానికి, దేశంలో కనీసం 20 ప్రదేశాలలో ఉన్న కీలక ఖనిజాల ఉనికిని తెలుసుకొని సత్వరమే అక్కడి శాంపిల్స్ ని పరిశీలించడం అన్వేషణ జరిపించడం ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించడం వంటివి ఈ కమిటీ వారు అధ్యయనం చేయాల్సి ఉంటుందని అధ్యయన నివేదికను ఏడాదిలోగా సమర్పించాలని కూడా పేర్కొంది.
నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించింది. కీలక ఖనిజాల లభ్యత విస్తరణ ఎంత ఉంది అనేది గుర్తించి అనంతరం శాంపిల్ అనాలసిస్ జరిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# పువర్తి కన్నీటి సంద్రం..!

**ఖమ్మం బ్యూరో, మహా:** నవంబర్ 20, 2025. సాయంత్రం. ఆ కోయగూడెం.. పువర్తి. ఇప్పుడు అది కేవలం ఒక గ్రామం కాదు. రెక్కలు రాలిన పక్షిలా లేదు. గుండె పగిలిన తల్లి ఆక్రందనలా, గగనాన కమ్ముకున్న నల్లటి మబ్బులా నిశ్శబ్దంగా మారింది. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మడ్వీ హిడ్మా మృతదేహం భద్రతా బలగాల బందోబస్తు నడుమ ఇక్కడికి చేరుకుంది. నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వస్తున్న బూట్ల చప్పుడు తప్ప, అక్కడ ఊపిరి సలపడం లేదు. పూంజీ... మడ్వీ పూంజే. 72 ఏళ్ల ఆ ఎముకల గూడు. ఆ తల్లి గొంతులో ఇప్పుడు పలికేందుకు మాట లేదు, కళ్లలో కన్నీరు లేదు. 'కొడుకా, ఇంటికి రా రా!' అని ఆశగా పిలిచిన ఆ స్వరం, ఇవాళ తెల్లగుడ్డలో చుట్టి వచ్చిన బిడ్డ 'శవం'పై శాశ్వతంగా ఆరిపోయింది. ఆయుధాన్ని వదిలిపెట్టి రమ్మని కోరిన తల్లికి, బిడ్డ భౌతికకాయం మాత్రమే మిగిలింది. పువర్తి మట్టిలో పదిలం అవుతున్న ఆ కన్నీటి చార, ఒక తల్లి కడుపుకోతకు, ఒక గిరిజన గ్రామం అనుభవిస్తున్న విషాదానికి నిలువెత్తు సాక్ష్యం హిడ్మా తల్లి, 72 ఏళ్ల మడ్వీ పూంజే, తన బిడ్డ మరణవార్త విన్న నాటి నుండి ఎండిపోయి, బండ కట్టి, శూన్యంగా చూస్తున్నారు. నలుగురైదుగురు కానిస్టేబుళ్లు వచ్చి ఆ గుండెపగిలే వార్త చెప్పినప్పుడు, ఆమె దీనంగా, 'అయ్యా, నేను ముసల్దాన్ని.. నా కొడుకు శవాన్నైనా ఇక్కడికి తీసుకువచ్చి చివరి చూపులు చూపించండయ్యా' అని వేడుకున్నారు. ఆ వినతి మేరకు, బుధవారం రాత్రి పోస్ట్‌మార్టం పూర్తి అయిన తర్వాత, గురువారం ఉదయం హిడ్మా భౌతికకాయాన్ని రంపచోడవరం మార్చురీ నుంచి భారీ బందోబస్తు నడుమ పువర్తికి తీసుకువచ్చారు. ఆ తల్లి మాతృత్వానికి, ఆ కడుపుకోతకు ప్రభుత్వం ఇచ్చిన చివరి గౌరవం ఇది. ఆ 'తెల్లగుడ్డ చుట్టిన అదృశ్యాన్ని' చూసిన మడ్వీ పూంజే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆమె మాతృత్వమంతా 'రూన్-సౌన్' అనే ఆర్తనాదంగా మారిపోయింది. అది చిన్నగా మొదలైన కుమిలిపాటు. నెమ్మదిగా కేకలా మారి.. హిమాలయాన్ని కదిలించే శక్తిలా



పెద్దదై.. చివరకు మళ్లీ గుండెలో కలిసిపోయే విలాపం. 'నాన్నా, నువ్వు అడవిలో ఏమైపోయావో అనుకున్నా గాని, తెల్లగుడ్డలో ఇంత తొందరగా నా దగ్గరికి వస్తావని అనుకోలేదురా! ఈ ముసల్దాని బాధ్యత వదిలి ఎక్కడికి పోయావు కొడుకా?' అని రోదించింది. ఆ విలాపం విన్న చుట్టుపక్కల జనం భయంతో వణుకుతూ, కళ్ల నిండా కన్నీళ్లతో దూరంగా ఉండిపోయారు.

### జనసంద్రమైన గ్రామం, ఆరిపోయిన ఆశలు

హిడ్మా కమ్యూనిస్టు కావచ్చు, దేశాన్ని గడగడలాడించిన నాయకుడు కావచ్చు. కానీ, ఇప్పుడు ఆ పేటికలో ఉన్నది కేవలం ఒక కొడుకు శవం. ఆ తల్లికి లోకమంతా ఆ కొడుకే. గతంలో హోం మంత్రి శర్మతో కలిసి భోజనం చేసినప్పుడు, 'ఇంటికి రా రా కొడుకా', 'లొంగిపోతే పునరావాసం ఇస్తాం' అని ఆ తల్లి గుండెలో పడిన ఆశలన్నీ, ఇవాళ తెల్లగుడ్డలో కాలిపోతున్నాయి. ఆయుధాన్ని వదిలిపెట్టి రమ్మని కోరిన తల్లికి, బిడ్డ శవం మాత్రమే మిగిలింది. హిడ్మా దంపతుల అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పరిసర గ్రామాల ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి ఆదివాసీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సుదూర ప్రాంతాల నుండి సైతం కాలినడకన పువర్తి గ్రామానికి చేరుకోవడంతో,



కీకారణ్యంలో ఉన్న ఆ ప్రాంతం ఒక్కసారిగా జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా హిడ్మా బంధువుల రోదనలు



మిన్నంటాయి. మృతదేహాలను చూసిన వారందరూ కన్నీరు మున్నీరుగా విలపించారు.

### కట్టుదిట్టమైన భద్రత.. న్యాయ విచారణ డిమాండ్

**మావోయిస్టు అగ్రనేత అంత్యక్రియల నేపథ్యంలో పువర్తి, పరిసర గ్రామాల్లో పోలీసు బలగాలు పెద్ద ఎత్తున మోహరించాయి. పువర్తి గ్రామానికి వచ్చే వారిని ఎక్కడిక్కడ నిలిపివేసి ఆరాతీశారు. మావోయిస్టులు ఏదైన అవాంఛనీయమైన ఘటనలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహించారు. మరోవైపు, హిడ్మా, అతడి భార్య, సన్నిహితులది బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తూ, మారేడుమిల్లి ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హిడ్మా కాలం ముగిసింది. పువర్తి గ్రామం కొత్త మార్గంలో నడవవచ్చు. భద్రతా క్యాంపులు ఎత్తివేయవచ్చు. పాఠశాలలు రావచ్చు. కానీ, ఆ గూడెం గుండె లోపల... ఒక తల్లి ఏడుపు శాశ్వతంగా ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. ఆ కళ్లల్లో నీళ్లు ఇంకిపోయినా.. ఆ గుండెలో మంట మాత్రం ఆరిపోదు. మాతృమూర్తి వేదన మాత్రం ఆ అడవిలో ఎప్పటికీ ఒక విషాద గీతంలా మిగిలిపోతుంది.**

# మధిరకు నవశకం

**మధిర, మహా:** మధిర బస్టాండ్...కేవలం రాకపోకల కేంద్రం కాదు, నాలుగు దశాబ్దాల పాటు మధిర ప్రజల ఆశలు, ఆకాంక్షలు, రాజకీయ చైతన్యానికి నిశ్శబ్ద వేదిక. చరిత్రపుటల్లో చెరిగిపోని జ్ఞాపకాలను మోస్తూ, ఎన్నో తరాలకు ప్రయాణ మార్గంగా నిలిచిన ఆ 'పాత బస్టాండ్' శకం నేటితో ముగిసింది.

### అన్నగారి జ్ఞాపకం, మధిర ప్రజల హృదయం

ఆనాటి ముచ్చట నేటికీ మధిర ప్రజల నోట నానుతూనే ఉంది. 1984 ఏప్రిల్‌లో... తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (అన్న ఎన్టీఆర్) చేతుల మీదుగా ఈ బస్టాండ్‌కు శంకుస్థాపన జరిగింది. ఆ దివ్యమైన అడుగుజాడలు పడిన రోజు... మధిర రవాణా రంగంలో ఒక సువర్ణాక్షరం. ఆ తర్వాత, 1990 అక్టోబర్ 26న ఆ నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, బోడెపూడి వెంకటేశ్వరరావు ద్వారా జరిగిన ఘన ప్రారంభోత్సవం మధిరకు కొత్త వెలుగునిచ్చింది. ఈ 40 ఏళ్లలో బస్టాండ్ చూసిన మార్పులు ఎన్నో ..ఎండకు తడుస్తూ, వానకు తడుస్తూ, రైతుల



సరుకులను, ఉద్యోగుల ఆత్రుతను, పండుగ సందడిని... మరెన్నో వేల కథలకు సాక్షిగా నిలిచింది.

### నూతన శకానికి నాంది పలికిన భట్టి విక్రమార్క

కాలం ఆగదు. పెరుగుతున్న జనాభాకు, ఆధునిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మధిర ముద్దుబిడ్డ మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని, కోట్లాది రూపాయల నిధులతో నూతన బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పాత శకానికి వీడ్కోలు పలికి, మధిరకు మరింత అభివృద్ధి, ఆధునికీకరణను అందించేందుకు తొలి అడుగు వేశారు. కొన్ని గుండెల్లో 'అన్నగారి జ్ఞాపకం' చెరిగిపోతోందనే చిన్న బాధ ఉన్నప్పటికీ, మెజారిటీ మధిర ప్రజలు ప్రజా సౌకర్యాల కోసం వస్తున్న ఈ కొత్త వరవడిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారు. పాత చరిత్రను గుండెల్లో దాచుకుంటూనే, నూతన బస్టాండ్ రూపంలో మధిర పట్టణం మరో అద్భుతమైన అధ్యాయాన్ని, సరికొత్త శకాన్ని ప్రారంభించబోతోంది.

## సింగరేణి ప్రతిభను జాతీయస్థాయిలో చాటుతాం



**జూలూరుపాడు, మహా:** ఈనెల 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ లోని లక్నో లో జరిగే బాల బాలికల జాతీయస్థాయి జాంబోరి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో సింగరేణి సత్తా చాటుతామని టీం లీడర్స్ స్వామి, వాసినేని శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కాంపిటేషన్ లో పాల్గొనేందుకు సింగరేణి డిస్టిక్ అసోసియేషన్ నుండి స్కౌట్ లీడర్స్, మాస్టర్స్, స్కౌట్స్, గైడ్స్ గురువారం కాజీపేట నుండి ప్రయాగరాజ్ బయలుదేరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కాంపిటేషన్ లో పైయినీరింగ్, క్యాంప్ క్రాఫ్ట్, స్టేట్ గేట్ నిర్మించి జాతీయ స్థాయిలో సింగరేణి సత్తాను చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో జరుగుతున్న కాంపిటేషన్ లో పాల్గొనేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తున్న సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సెక్రటరీలు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలి: ఎంపీడీవో సంకీర్త్



**పినపాక ,మహా:** గ్రామాల్లో తమ పరిధిలో ఉన్న సమస్యలపై సెక్రటరీలు దృష్టి సారించాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. శానిటేషన్ , గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. అలాగే ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలన్నారు. వివరాలను రిజిస్టర్ లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు . ఈ సమావేశంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.